




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

జిల్లాల అనుబంధం








సంపుటి - 04 సంచిక - 239 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 26 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-


# గృహనిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష



- లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- కేంద్రం ఇచ్చే ఆవాస్ యోజన ఇళ్లు పొందాలి
- రాజీవ్‌స్వగృహ ఇళ్లను వెంటనే వేలం వేయండి

హైదరాబాద్ అక్షర విజేత,

దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రామ/ వార్డు, మండల/ పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి 2లో

## బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తా



2

- అందుకే రాజకీయాలు వదులుకున్నా
- ప్రముఖ బిసి నేత ఆర్.కృష్ణయ్య

## జానీ మాస్టర్‌కు నాలుగు రోజుల కస్టడీ

- థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దని కోర్టు ఆదేశం



హైదరాబాద్,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): తన వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనను నాలుగు రోజులపాటు పోలీసు కస్టడీకి కోర్ట్ అనుమతించింది. ఈ మేరకు జానీ మాస్టర్ కస్టడీ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ అనంతరం న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. 4 రోజులు కస్టడీకి ఇస్తున్నట్టు స్పష్టం చేసింది. బుధవారం నుంచి శనివారం వరకు కస్టడీకి రంగారెడ్డి కోర్టు అనుమతించింది. పోక్సోపై నార్సింగ్ పోలీసులు విచారణ జరపనున్నారు. జానీ మాస్టర్‌ను కస్టడీలోకి తీసుకునేందుకు నార్సింగ్ పోలీసులు చంచల్ గూడ జైలుకి వెళ్లారు. కాగా ఇప్పటికే బాధితురాల నుంచి పోలీసులు పలు ఆధారాలను సేకరించారు. వీటిని జానీ ముందు పెట్టి ఆయనను పోలీసులు ప్రశ్నించ నున్నారు. కాగా జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ సోమవారానికి వాయిదా పడింది. పోలీసు విచారణలో జానీ మాస్టర్ ఏం చెప్పబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. బాధితురాలు ఇప్పటికే పలు సాక్ష్యాలను సమర్పించారంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో విచారణలో జానీ మాస్టర్ చెప్తారన్నది ఆసక్తికరంగా మారింది. అత్యాచారం కేసులో అరెస్టయిన జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషా(42)ను పోలీసులు ఇటీవలే చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఆయన్ను గోవా నుంచి నగరానికి తీసుకొచ్చి శుక్రవారం మధ్యాహ్నం రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్
మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. కస్టడీలో థరడ్ డిగ్రీ ఉపయోగించవద్దని కోర్టు పోలీసులను ఆదేశించింది.

## త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి



- రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు
- పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు

2

# గృహనిర్మాణంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష

కమిటీల ఏర్పాటుకు విధివిధినాలు ఒకట్రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా... అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్దిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఎండీ వి.పి.గౌతమ్, ఇతర అధికారులు పాల్గొన్నారు..

# బిసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తా

హైదరాబాద్ అక్షర విజేత,
బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు. అందుకే తాను రాజ్యసభను వదులుకున్నానని అన్నారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడార. వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరఫున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరోవైపు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.

# ఢిల్లీ సిఎం అతిశీకి జడ్ కేటగిరి భద్రత

## కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు నిర్ణయం

న్యూఢిల్లీ అక్షర విజేత,
ఇటీవల దిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీకి దిల్లీ పోలీసులు జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. ఆమె కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రత కల్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రోటోకాల్ ప్రకారం.. కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు దిల్లీ సీఎం జెడ్ కేటగిరీ సెక్యూరిటీ వర్తిస్తుంది. దీంతో ఆతిశీకి రక్షణగా దిల్లీ పోలీసులు 22 మందిని షిఫ్టుల వారీగా మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో పీఎస్‌వోలు, ఎస్కార్ట్స్, సాయుధ గార్డులు ఉంటారు. అయితే, ఎప్పటికప్పుడు ముప్పును అంచనా వేసి కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు ఆమె భద్రతను సమీక్షించే అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే దిల్లీలో అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి కొత్త రేట్లు అమలులోకి వస్తాయని సీఎం ఆతిశీ వెల్లడించారు. తాజా నిర్ణయంతో నైపుణ్యం లేని కార్మికులకు కనీస వేతనం రూ.18,066, మధ్యస్తంగా నైపుణ్యం కలిగిన వారికి రూ.19,929, నైపుణ్యం కలిగినవారికి రూ.21,917కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సామాన్య ప్రజలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు అవసరమైన ప్రతి చర్యనూ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

# 28న కాలినడకన తిరుమలకు జగన్

## - ఆలయాల్లో పూజలకు వైసిపి పిలుపు

అమరావతి,అక్షర విజేత,
అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుమలకు కాలినడకన వెళ్లనున్నారు. లడ్డూ వ్యవహారంలో చంద్రబాబు చేసిన ఆరోపణలతో తిరుమల ఆలయ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను మంటగలిపారని పేర్కొంటూ వైసీపీ ఆలయాల్లో పూజలకు పిలుపునిచ్చింది. ఈనెల 28న రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో పూజలు చేపట్టాలని వైఎస్ జగన్ ట్విట్టర్ వేదిక ద్వారా పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆయన తిరుమల వేంకటేశ్వరస్వామి వద్దకు మెట్ల మార్గాన వెళ్లనున్నారు. తిరుమల లడ్డూ పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైసీపీ పూజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బుధవారం ఎక్స్ వేదిక ద్వారా వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి

హైదరాబాద్ అక్షర విజేత,
'పాలమూరు-రంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం గా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంవత్సరంలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఛైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్డర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

# వరద బాధితుల ఖాతాల్లోకి నష్టపరిహారం

## - వరదలో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపులు



విజయవాడ,అక్షర విజేత,
రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. వరద ఉధృతితో సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. భారీ వరదలు విజయవాడ వాసులను అంతలాకుతలం చేశాయి. భారీ వరదల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు సహా ప్రతీ ఒక్కరూ వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా వరద బాధితులకు సర్కార్ వరద సహాయాన్ని కూడా ప్రకటించింది. బుధవారం నాడు సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌లో వరద బాధితులకు నష్ట పరిహారాన్ని అందజేశారు. విజయవాడలోని 179 సచివాలయాల పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం సాయం అందిస్తుంది. నేరుగా వరద బాధితుల ఖాతాల్లోకి నష్టపరిహారం సొమ్మును జమ చేశారు. ఎన్యూమరేషన్ పూర్తి కావడంతో అర్హులైన బాధితులందరికీ వారి ఖాతాల్లో పరిహారం డబ్బులు జమ కానున్నాయి. వరదలతో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపులు కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వం అందించిన సహాయ వివరాలు ఈ కింద విధంగా ఉన్నాయి.
వరద సాయం కింద బాధిత ప్రజలకు, పంట నష్టం కింద రైతులకు పరిహారం రూపంలో ప్రజలకు అందించిన మొత్తం - రూ.602 కోట్లుగా ఉంది. భారీ వర్షాలు వరదలకు చనిపోయిన వారు 74 మందికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందజేసారు. భారీ వర్షాలకు చనిపోయిన పశ సంపద 1562గా గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా మునిగిన ఇళ్లు 1,18,070- పరిహారం రూ.215 కోట్లు అందచేశారు. విజయవాడలో మొత్తం ముంపు నివాసాలు 78,558గా గుర్తించారు. విజయవాడలో పూర్తిగా మునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లు 64,799 గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25 వేల చొప్పున సాయం రూ. 161.99 కోట్లు,విజయవాడలో ఒకటి, ఆపై అంతస్తులు 13759 ఇళ్లు, మొదటి ఆపై అంతస్తు వారికి రూ.10 వేల చొప్పన రూ.13.76 కోట్లు,చనిపోయిన వారికి, పశు సంపదకు పరిహారం రూ.6.83 కోట్లు చెల్లించారు. దెబ్బతిన్న 44402 ద్విచక్రవాహనాలకు రూ.3 వేల చొప్పున పరిహారం రూ.13.32 కోట్లు అందచేశారు. దెబ్బతిన్న 4348 ఆటోలకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం రూ.4.34 కోట్లు ఇచ్చారు. అలాగే దెబ్బతిన్న 1243 తోపుడు బండ్లకు రూ.20 చొప్పున పరిహారం రూ. 2.48 కోట్లు ఇచ్చారు. దెబ్బతిన్న 5,181 కిరాణా షాపులు, హోటల్స్ రూ. 25 వేల చొప్పున పరిహారం రూ.12.97 కోట్లు, దెబ్బతిన్న 2500 చిన్నతరహా పరిశ్రమలకు రూ. 50 వేల చొప్పున రూ. 12.50 కోట్లు, దెబ్బతిన్న 469 పరిశ్రమలకు రూ. లక్ష చొప్పున రూ. 4.69 కోట్లు., దెబ్బతిన్న 197 పెద్ద పరిశ్రమలకు రూ.1.50 లక్షల చొప్పున రూ. 2.95 కోట్లు, మొత్తం దెబ్బతిన్న 8347 పరిశ్రమలకు పరిహారం రూ.33.97 కోట్లు అందించారు. మొత్తం 1,12,345 హెక్టార్లతో 22 రకాల వ్యవసాయ పంటలకు పరిహారం రూ. 278 కోట్లు కాగామొత్తం 9236 హెక్టార్లలో హార్టికల్చర్ పంటలకు నష్ట పరిహారం రూ. 32.67 కోట్లుగా అందచేశారు.

# వరద సమయంలో ఉద్యమస్ఫూర్తితో పనిచేశాం

## - ప్రజల కష్టాల్లో అందరు ఒక్కటై పనిచేశారు

## - సిఎం సహాయనిధికి భారీగా చేయూత

## 4 00కోట్ల సాయం అందిందన్న సిఎం చంద్రబాబు



విజయవాడ,అక్షర విజేత,
వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందు కెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం. బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొ÷-లకెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ృ÷ర్ ఇంజిన్లు శు భ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశామని చంద్రబాబు తెలిపారు.

# ఎపికి స్పెషల్ కేటగిరీ కింద రూ.15.81 కోట్లు

## - విభజన చట్టం కింద పదేళ్లలో రూ.35,491 కోట్లు

అమరావతి,అక్షర విజేత,
ఏపీ స్పెషల్ కేటగిరి ప్యాకేజీ కింద రూ.15.81 కోట్లు, విభజన చట్టం కింద పదేళ్లలో రూ.35,491 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. విజయవాడకు చెందిన ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ అడిగిన సమాచారానికి కేంద్ర ఆర్థికశాఖలోని ఎక్స్పెండిచర్ విభాగం వివరాలు వెల్లడించింది. స్పెషల్ అసిస్టెన్స్ కింద 2018-19లో, ఈఏపీ ప్రాజెక్టుల కింద 2015-20 మధ్య రుణానికి సంబంధించి వడ్డీ కింద రూ.15.18 కోట్లు విడుదల చేసినట్టు పేర్కొంది. ఏపీఆర్‌ఏ చట్టంలోని రిసోర్స్ గ్యాప్ కింద రూ.16,078 కోట్లు, 7 వెనుకబడిన జిల్లాలకు 2014 నుంచి 2020 వరకూ రూ.1,750 కోట్లు, మౌలిక సదుపాయాల కోసం రూ.2,500 కోట్లు, పోలవరానికి రూ,15,147 కోట్లు ఇచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మొత్తంగా ఏపీకి విభజన అనంతరం పదేళ్లలో రూ.35,491.57 కోట్ల నిధులు ఇచ్చినట్లు ఆర్టీఐ సమాచారంలో కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.

### మంత్రులకు రైతుల పక్షన వినతి పత్రం ఇచ్చేందుకు బయలుదేరిన

# బాసు హనుమంతు నాయుడును, పార్టీ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**అక్షర విజేత గట్టు:**
రైతుల సమస్యలపై మంత్రులకు వినతిపత్రం ఇచ్చేందుకు బయలుదేరిన మమ్మల్ని అరెస్టు చేయడం హేమమైన చర్య జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర మంత్రులను కలిసి,గట్టు ఎత్తిపోతుల పథకంలో రైతులు యొక్క భూమి విషయంలో మరియు నియోజకవర్గంలో రుణమాఫీ కానీ రైతుల పక్షాన మంత్రులకు వినతిపత్రం ఇచ్చేందుకు,గద్వాల్ పట్టణం నుంచి గట్టుకు బయలుదేరేందుకు వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు మరియు పార్టీ జిల్లా నాయకులను పోలీస్ లు అరెస్టు చేసి,స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ అంతర్రాష్ట్ర ప్రాజెక్టులో భాగంగా గట్టు ఎత్తిపోతుల పథకంలో భూములు పోతున్న రైతుల విషయంపై మరియు రుణమాఫీ కానీ రైతుల సమస్యలపై మేము మంత్రులకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న మమ్మల్ని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని దీనిపై మేము ప్రశ్నిస్తే,అరెస్టు ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు రైతుల పక్షన ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారన్నారు వీరి వెంట,మోనేష్,శేఖర్ నాయుడు,తిరుమల,ఎస్



రాము,కురువ పల్లయ్య,బాసు గోపాల్,రాజు నాయుడు,రాయపురం వీరేష్,హమోద్,మజ్జు,సామెల్,రవి,సురేష్,కామేష్,మరియు పార్టీ నాయకులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### - నాగర్ దొడ్డి వెంకట రాములు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జోగులాంబ గద్వాల జిల్లా

**అక్షర విజేత అయిజ:**
గట్టు మండలంలోని గట్టు ఎత్తిపోతల పథకం పరిశీలించడానికి వస్తున్న మంత్రులని అడ్డుకోవడానికి ప్రయత్నించిన టిఆర్ఎస్ నాయకుల్ని అక్రమంగా అరెస్టు చేయడం దారుణం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుపరచమని కోరటం రైతుల రుణమాఫీని సంపూర్ణంగా మాఫీ చేయకపోవడం ఏ హామీని సంపూర్ణంగా అమలు చేయలేని ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే ఒక నేరంగా మారిందని పోలీసులు మాటి మాటికి టిఆర్ఎస్ నాయకుల్ని అరెస్టు చేయడం ఆనవాయితీగా మారింది ప్రజా పరిపాలన అని చెప్పుకుంటూ నే పోలీస్ పాలనగా మారుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని లేకపోతే భవిష్యత్తులో ప్రశ్నించడమే ఒక నేరంగా మారిపోతున్నదని గతంలో ఏ ప్రభుత్వంలో చేయనంత అరెస్టులు కొనసాగుతున్నాయని విద్యార్థుల్ని నిరుద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నించే ప్రజల్ని ప్రశ్నించే నాయకుల్ని ప్రశ్నించే ప్రజా సమూహాల్ని పోలీసులు నిర్బంధానికి గురి చేయటం పరిపాటిగా మారిందని ప్రజాపాలన పోలీస్ పాలనగా మారిపోతుందని అరెస్టు చేసిన జిల్లా నాయకుల ను కేటిదొడ్డి పోలీస్ స్టేషన్లో



ఉంచారు జిల్లా నాయకులు బాస్ హనుమంతు నాయుడు కురువ పల్లయ్య మోనేష్ ఆచారి ముని తిరుమలేష్ తదితరులు ఉన్నారని వారిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

## పాపన్నపేట ఎంఈఓగా బాధ్యతలను స్వీకరించిన ప్రతాప్ రెడ్డి

**అక్షరవిజేత,పాపన్నపేట**
పాపన్నపేట మండల విద్యాధికారిగా ప్రతాప్ రెడ్డి బుధవారం ఎంఆర్ సి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పొడిచన్ పల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా ప్రతాప్ రెడ్డి విధులు నిర్వహిస్తున్నారు. మండల నోడల్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో మండల విద్యా శాఖ ను ముందు వరుసలో ఉంచుతానని అన్నారు. వివిధ సంఘాల బాధ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు





సురేందర్ గౌడ్, మహేశ్వర్, శ్రీనివాస్ రావు, ఆరోగ్యం, సంఘ భాద్యులు వెంకట్ రాం రెడ్డి , పంతులు రాజు, సురేష్, బాలరాజు, మంగ నర్సింలు , బాల మల్లేష్ , రమేష్ ,అనిల్ ,నవాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణి షాపింగ్ మాల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన యువనేత సాగర్ షేట్కార్

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్**
నారాయణాఖేడ్ మున్సిపల్ లో గల నారాయణి షాపింగ్ మాల్ 10 వార్షికోత్సవ వేడుకల్లో యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని 10 సంవత్సరలు పూర్తి చేసుకుందున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యాలు యువనేత సాగర్ షేట్కార్ ను శాలు వాతో సన్మానిం చారు. ఈ కార్యక్రమం లో నారాయ ణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్ ,నారాయణఖేడ్



నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,మనోజ్ పటేల్,బూసి రెడ్డి,కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారులలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పోరాట సమితి





**అక్షర విజేత నర్సంపేట**
తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీఓ కి వినతి పత్రం అందజేశారుకాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లోదార్ల రమ దేవి మత్స్య నరసయ్య గౌడ్ మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి బైరి తిరుపతి రెడ్డి బోళ్ల స్వామి పులిగిల్ల యాదగిరి పలనాడు సాంబయ్య దుగ్గి రాజు వేల్పుల సురేష్ గాన్లోజ్ భాస్కర్ బోనాల రవి పెండ్యాల కృష్ణ దార్ల చంద్రమ్మ రచ్చ రఘు పొన్నం రజిత ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు..

## గుజారత్‌లో రైలు ప్రమాదానికి కుట్ర

### పట్టా భాగాన్ని ఢీకొట్టి ఆగిపోయిన ప్యాసింజర్ రైలు

**గాంధీనగర్,అక్షరవిజేత,**
ఇటీవలి కాలంలో రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు జరుగుతున్న సంఘటనలు ఎదురవుతున్నాయి. తాజాగా గుజరాత్ లోని బొటాడ్ జిల్లా కుండ్లీ గ్రామానికి సమీపంలో బుధవారం తెల్లవారు జామున ట్రాక్‌పై పడి ఉన్న రైలు పట్టా భాగాన్ని ప్యాసింజర్ రైలు ఢీకొని అక్కడే నిలిచిపోయింది. ఓఖా భావ్‌నగర్ ప్యాసింజర్ రైలు రాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి మీదుగా వెళ్తూ నాలుగు అడుగుల పొడవున్న పాత రైలు పట్టా భాగాన్ని ఢీకొట్టి ఆగిపోయిందని బొటాడ్ ఎస్పి కిషోర్ బలోలియా చెప్పారు. దాంతో కొన్ని గంటల పాటు రైలును ఆపవలసి వచ్చిందన్నారు. ఈ సంఘటన గురించి బుధవారం ఉదయం 7.30 గంటలకు తెలియగానే ఆ ప్రదేశానికి పోలీస్ అధికారులు వెళ్లి దర్యాప్తు చేపట్టారు. కుండ్లీ రైల్వేస్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ సంఘటన జరిగింది. రైలును పట్టాల నుంచి తప్పించే ఇదో విద్రోహచర్యగా భావిస్తున్నారు. అధికారులు , పోలీస్‌లు పరిస్థితిని చక్కదిద్ది తిరిగి రైళ్లు యధావిధిగా తిరిగేలా చర్యలు తీసుకున్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**అక్షర విజేత నారాయణపేట /ధన్వాడ**
ధన్వాడ జాతీయవాదాన్ని ఎలుగెత్తి చాటి చెప్పిన ఏకాత్మ సిద్ధాంతకర్త పండిత్ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు చేయడం జరిగింది ఈయొక్క కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు పంది రామచంద్రి మరియు ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు మాకం సురేందర్ మరియు భూత్ అధ్యక్షులు మాదారం రవి కేంచే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ బీజేపీ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్.. దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత దేశ సేవలో ముందుండాలని సూచించారు.

## దేవరకొండ మండలం కొండ భీమనపల్లిలో ఎర్ర గణేష్ మృతి బాధాకరం

### - బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన ఎర్ర గణేష్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహానికి నివాళులర్పించారు. అనంతరం గణేష్ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గణేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గణేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బొడ్డుపల్లి కృష్ణ,గుండాల వెంకట్,నేనావత్ నాగార్జున, ఎర్ర విజయ్, గోపి తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
ఆరోగ్య గ్రామాల పరిరక్షణే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. పీఏపల్లి మండలం అజ్మాపురంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 250 మందికి గుండె, కంటి, ఆర్తో లాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ భిక్షమయ్య, జంగయ్య, రాజేష్, మాజీ సర్పంచులు రామకృష్ణ, సత్యనారాయణ, ఉన్నారు.

# పి హెచ్ సి లో పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్

## స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం లో ఎంపీడీవో

**అక్షరవిజేత,చారకొండ:**
స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం మండలంలో సెప్టెంబర్ 17నుండిఅక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నారు.బుధవారం చారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చారకొండ మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ చెక్ అప్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమా నికి ఎంపీడీవో ఎండి ఇసాక్ హుస్సేన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలపారిశుద్ధ్య కార్మికులనుఉద్దేశించిమాట్లాడుతూకార్మికులుగ్రామాలలోచెత్తాచెదరంఎత్తివేసత్రా,మురికికాలువలో పనిచేస్తూ గ్రామాలను శుభ్రపరుస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని,ఇందు కొరకు పారిశుద్ధ్య కార్మికులు రోగాల బారిన పడకుండా వారికి స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా వారికి హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛత ఈ సేవ,ఈ కార్యక్రమంలో ఎం పి ఓ వెంకటేష్,మండల వైద్యాధికారి డాక్టర్ మంజు



భార్గవి,వైద్యసిబ్బంది,పంచాయతీకార్యదర్శులు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## మాజీ సర్పంచ్ తీగుళ్ల సత్యం

**అక్షర విజేత గజ్వేల్:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీ లలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని జగదేవపూర్ మండల్ అంతాయా గూడెం మాజీ సర్పంచ్ తిగుల్ల సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఇంకా బిల్లులు చెల్లించకపోవడం తాజా మాజీ సర్పంచులను త్రివ మనోవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. పెండింగులు ఉన్న బిల్లులు చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని విడుదల చేయడం లేదని, తాము పెట్టిన డబ్బు రాక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.
పెండింగ్ బిల్లుల చెల్లింపు విషయమై నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో లోగడ చేసిన పనుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో గత ప్రభుత్వ ఆదేశానుసారం



వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు తదితర పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఆయా పనులకు ప్రభుత్వం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో అప్పటి సర్పంచ్‌లు లక్షల రూపాయలు అప్పులు చేసి పనులు పూర్తి చేశారని పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గత, ప్రస్తుత ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో జాప్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లులను తక్షణమే మంజూరు చేసే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## వికలాంగులను అవమానపరుస్తూ, దాడి చేసిన ఆర్టీసీ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలి.

# వి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
బస్సుఆపట్లేదు అని అడిగినందుకు ఇబ్రాహింపట్నం మండల ఐకేపి ఎపిఎం రవిందర్ (వికలాంగుడు) పై ఇబ్రాహింపట్నం డిపో బస్సు నెంబర్. టీఎస్ 07యూ జి 8226. ఆర్టీసి డ్రైవర్ జంగయ్య వికలత్వాన్ని అవమానిస్తూ దాడి చేసిన వ్యక్తిని ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ నర్సప్పకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వి. హెచ్. పి. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ రోజురోజుకు వికలాంగులపై దాడులు జరుగుతున్నాయి కాబట్టి వికలాంగులను వికలత్వం పేరుతో అవమానిస్తూ కించపరుస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులను బస్సులలో సీట్లు ఇవ్వకుండా అనేక బస్సులలో వికలాంగులను అవమాన పరుస్తున్నారు కాబట్టి ఆర్టీసీ యాజమాన్యం ఇటువంటి సమస్యల మీద వెంటనే స్పందించి ఏపీఎం రవీందర్ మీద జరిగిన దాడి ఇంకో వికలాంగునికి జరగకుండా ఉండాలంటే ఆర్టీసీ డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు చిట్టి రాజు జిల్లా అధికార



ప్రతినిధి యాచారం జంగయ్య, నియోజకవర్గ ఇన్చార్జి మద్దెల బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గువ్వల యాదయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల సంజీవ, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ కందుకూరి నాగరాజు, అధ్యక్షుడు యాచారం మండల మాజీ అధ్యక్షులు మహ్మద్ సలీం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ టౌన్ ఉపాధ్యక్షులు చెరుకూరి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ నియామకాల పట్ల పి ఆర్ టి యు హర్షం

**అక్షరవిజేత, పాపన్నపేట**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు మండల విద్యాధికారులను నియమించడం హర్షించదగిన పరిణామం అని పిఆర్టియుటిఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో ఇదొక శుభ పరిణామం అన్నారు. విద్యా వ్యవస్థ బాగుపడటానికి ఈ నియామకాలు ఉపకరిస్తాయని తెలిపారు. ఒక్క విద్యాధికారి 11 మండలాలకు ఇన్చార్జిలుగా నెట్టుకొస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కొక్క మండలానికి ఒక్కొక్క మండల విద్యాధికారికి బాధ్యతలు అప్పజెప్పడం మంచి నిర్ణయం అని ప్రశంసించారు.



అదేవిధంగా జిల్లా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో కూడా రెగ్యులర్ అధ్యాపకులను నియమించి డైట్ కళాశాలను కాపాడాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సుంకరి కృష్ణ కోరారు.

## నారాయణి షాపింగ్ మాల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన యువనేత సాగర్ షేట్కార్.

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.**
నారాయణాఖేడ్ మున్సిపల్ లో గల నారాయణి షాపింగ్ మాల్ 10 వార్షికోత్సవ వేడుకల్లో యువనేత సాగర్ షేట్కార్ పాల్గొని 10 సంవత్సరలు పూర్తి చేసుకుందున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ షాపింగ్ మాల్ యాజమాన్యాలు యువనేత సాగర్ షేట్కార్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్ ,నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,మనోజ్ పటేల్,బూసి రెడ్డి,కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పునరావాస కేంద్రాల పెండింగ్ పనులు

# పనులు పూర్తిచేయాలి

## – అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**అక్షర విజేత, నల్గొండ ప్రతినిధి :**
వివిధ ప్రాజెక్టుల కింద భూ సేకరణ, పునరావాస కేంద్రాల పనులకు సంబంధించిన పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకొని పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పునరావాస కేంద్రాలు, భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, రోడ్లు భవనాల శాఖ మంత్రులు ఎస్ఎల్ బిసీ వద్ద ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టుల పై సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. సమీక్షలో భాగంగా అన్ని ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలన్న మంత్రుల ఆదేశాల మేరకు బుధవారం అయన సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా ప్రాజెక్టుల కింద రిజర్వాయర్లు తదితరచోట్ల ఆర్ అండ్ ఆర్ పనులు, అలాగే భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని వేగవంతం చేయాలని చెప్పారు. ఉదయ సముద్రం సర్వేకు ప్రత్యేకించి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్ పెండింగ్ అవార్డు పనులను పూర్తి చేయాలని, అదేవిధంగా పెండ్లిపాకల కింద పెండింగ్ లో ఉన్న భూసేకరణను సైతం త్వరగా పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలని చెప్పారు. అంతేకాక గొట్టిముక్కల కింద అవార్డు పాస్ చేయడం జరిగిందని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వల కింద చెల్లింపులు చేయాల్సినవి వెంటనే చేయాలని, డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవార్డు పాస్ చేయాలని, జాతీయ రహదారి కింద భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ డీఎఫ్ఓ రాజశేఖర్ స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఆర్డీవోలు, ప్రాజెక్టు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.





## సింగూర్ నీటి విడుదలతో జలదిగ్బంధంలో ఏడుపాయల

# ఏడుపాయల ఆలయం చుట్టూ చేరిన మంజీర వరద

### ఘనపురం ప్రాజెక్టుపై ఉధృతంగా ప్రవహిస్తు పరవళ్లు తొక్కుతున్న మంజీర

### రాజగోపురంలో పూజలందుకుంటున్న వన దుర్గామాత







**అక్షరవిజేత,పాపన్నపేట**

ఎం బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయం చుట్టూ మంజీరా వరద చేరి ఉధృత స్థాయిలో ప్రవహిస్తుంది. దీంతో వన దుర్గాదేవి ఆలయం జలదిగ్బంధంలో ఉంది. ఆలయ రాజగోపురం మీదుగా, ప్రధాన ఆలయంలోకి మంజీరా చేరి నీరు ప్రవహిస్తోంది. ఉధృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ డ్యాం మంజీరా బ్యారేజ్ నుండి గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. దీంతో ఏ క్షణానైనా భారీగా వరద వచ్చే అవకాశం ఉంది. బుధవారం సాయంత్రం మంజీర ప్రవాహం ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు.వర్షాలకు ఘనపురం డ్యామ్ పై నుండి ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది.ఎల్లాపూర్ బ్రిడ్జి కింది నుండి మంజీర ఉధృతితో ప్రవహిస్తుంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలయ ఈఓ చంద్రశేఖర్,ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏడుపాయలకు వచ్చిన భక్తులు,పర్యాటకులు ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరను తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, రాజగోపురంలో ఉన్న దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు పూర్వ వైభోగం తీసుకొస్తాం .

## గట్టు అంతరాష్ట్ర ప్రాజెక్టు గా రూపొందించే సాధ్యాలను పరిశీలిస్తున్నాం

**అక్షర విజేత గట్టు:**

జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల జిల్లా గట్టు ఇరిగేషన్ పెండింగ్ పూర్తి చేసి గద్వాల జిల్లాను సస్యశ్యామలం చేస్తాం ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజిలను సరిచేసి వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో నీటిని నింపుతాం గట్టు ఎత్తిపోతల నల్ల సోమనాద్రి ప్రాజెక్టు అంతరాష్ట్ర ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తామని మంత్రి గారు పాలమూర్ లోని అన్ని ప్రాజెక్ట్ లను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేస్తాం పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్ట్ కు 27,500 కోట్లు ఖర్చు పెట్టి కొత్త ఆయకట్టు సృష్టించని కెసిఆర్ ప్రభుత్వం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని గట్టు ఎత్తిపోతల నల్ల సోమనాద్రి ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించడానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించి అంతర్రాష్ట్ర ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది

అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ జూపల్లి కృష్ణారావు కి ఎంపీ మల్లు రవి కి గద్వాల ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడ్డ గట్టు ప్రాంతానికి గట్టు లిఫ్ట్ ప్రాజెక్ట్ వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని,నియోజకవర్గం లోని రిజర్వాయర్ ల కేపాసిటీ పెంచి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగింది.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఆర్ డి ఎస్ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ జిల్లా లో 18టీ ఎం సి ల నీటి కేటాయింపులున్న కనీసం ఆరు టీ ఎం సి లు కూడా వాడుకోలేని పరిస్థితి అని నియోజకవర్గం లో 15 20 టీ ఎం సి ల కేపాసిటీ గల రిజర్వాయర్ ను నిర్మిస్తే భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి జూపల్లి సూచించడం జరిగింది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు గట్టు మండలం ఎడారి ప్రాంతంగా ఉండేది.ఈ ప్రాంతంలోని ప్రజలు వలసలుగా



ఇతర రాష్ట్రాలకు వెళ్లేవారు అని అన్నారు పాలమూర్ జిల్లాలో వున్నా అన్ని ప్రాజెక్ట్ లను త్వరతగతిన పూర్తి చేసి ఈ ప్రభుత్వ హయంలోనే ప్రజలకు చూపేడుతామని,గతంలో పాలమూర్ జిల్లాలో బ్రతకడానికి బయటకు వలసలు పోయేవారని భవిష్యత్తు లో పాలమూర్ కీ వలసలు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ లను పూర్తి చేసి అభివృద్ధి చెందే విధంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వం లో పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్ట్ కు 27,500కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకు కూడా కొత్త ఆయకట్టు తీసుకరాలేద ని విమర్శించారు ఆఖరికి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్ట్ కు నీటి కేటాయింపు కూడా కెసిఆర్ ప్రభుత్వం చేయలేదని అన్నారు.ఈ ప్రభుత్వం లో పాలమూర్ రంగారెడ్డి కీ నీటి కేటాయింపు చేపట్టమని అన్ని ప్రాజెక్ట్ లను తొందరలోనే పూర్తి చేసి చూపేడుతామని అన్నారు ర్యాలంపాడు రిజర్వాయర్ కేపాసిటీ పెంచి అనకట్ట లీక్ లను మరమ్మతులు చేసి పూర్తి స్థాయి లో నీటి నిలువ చేస్తామని తెలిపారు. ఆర్ డి ఎస్ సమస్య,మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను చేపట్టి అలంపూర్ నియోజకవర్గం లో కూడా పూర్తి స్థాయి ఆయకట్టు వరకు సాగు నీరందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ రావు ఇరిగేషన్ సెక్రటరీ ప్రశాంత్ ఈ ఎన్ సి అధికారి అనిల్ ఇతర ప్రభుత్వ శాఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా బాధ్యతలను స్వీకరించిన సుజాత

**అక్షరవిజేత, పాపన్నపేట**



టేక్మాల్ మండల విద్యాధికారిగా పి సుజాత బుధవారం మండల వనరుల కేంద్రంలో బాధ్యతలను స్వీకరించారు. ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది ఎంఐఎస్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ స్వామి, సిబ్బంది హరి తదితరులు ఎంఈఓ ను శాలువాతో సత్కరించారు.

## మర్కూక్ మండల విద్యాధికారిగా వెంకట రాములు నియామకం



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో బుధవారం మర్కూక్ మండల విద్యాధికారిగా వెంకటరాములు నియామకం అయ్యారు.గతంలో నోడల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన వెంకటరాములు మండల పరిధి విద్యాధికారిగా నియమితులైన సందర్భంగా మండల పిఆర్ టియు అధ్యక్షులు రేబల్లి శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.మర్కూక్ మండలానికి విద్యాధికారిగా రావడం చాలా సంతోషమని అన్నారు.అదే విధంగా మండల విద్యాధికారిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన విద్యాధికారి ఉదయ భాస్కర్ ను కలిసి కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తూ సన్మానించారు.మండల విద్యాధికారిగా ఉదయ భాస్కర్ ఉద్యోగ బాధ్యతలను నిబద్ధతతో నిజాయితీగా మిగతా వాళ్లకు ఆదర్శంగా ఉండేలా నిర్వహించారాని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పిఆర్ టియు ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబుద్దీన్,సీనియర్ నాయకులు రమణారావు, గణేష్,మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కృష్ణ,ఎంఐఎస్ లు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి బద్రతా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సౌమ్య

**అక్షర విజేత గజ్వేల్:**

సుప్రీం కోర్ట్ పిలుపు మేరకు గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మండల్ లీగల్ సర్వీస్ చైర్మన్ సౌమ్య పాల్గొని పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి బద్రతా అని పిలుపునిచ్చారు గాంధీ జయంతి వరకు స్వచ్ఛతా హి సేవ, పరిశుభ్రతే సేవ అనే కార్యక్రమం జరుగుతుందని గాంధీ జయంతి వచ్చే అక్టోబర్ 2వ తేదీన సముచితమైన రీతిలో జరుపుకునేందుకు వీలుగా దేశవ్యాప్తంగా పరిశుభ్రతతో కూడిన వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. సెప్టెంబర్ 15-అక్టోబర్ 2 మధ్య కాలంలో స్వచ్ఛతా కార్యక్రమాలను వేగవంతం చేయాలని అన్ని స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు అందరిని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి,న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, కోర్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

# మండలంలో పార్టీని బలోపేతం చేయాలి





**అక్షర విజేత మల్దకల్:**
బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు జోగులాంబ గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారి ఎస్ రాజు పిలుపునిచ్చారు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గోవిందు ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి లకు పోటీ చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.స్థానిక ఎన్నికలలో గెలుపుకి పార్టీ నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. మహానీయుల సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువ చేయాలన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు విలువ గురించి ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.మాజీ ప్రధాని విపిసింగ్ హాయంలో మండల్ కమిషన్ అమలుకరో నైతో కుర్చి ఖాళీ కరో అని అల్టిమేట్ జారి చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ మండల్ కమిషన్ అమలు జరిగి బీసీలకు రిజర్వేషన్ల ను సాధించి పెట్టిన ఘనత,కాన్షీరామ్ బహుజన్ సమాజ్ పార్టీకే చెందుతుందని ప్రజలకు వివరించాలన్నారు.మండలంలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఫలితాలను రాబట్టాలని కార్యకర్తలకి దిశ నిర్దేశం చేశారు.సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు బి రాజు ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్ రాజేష్ మరియు బెంజమెన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం

## వ్యక్తం చేస్తున్న ప్రజలు జెడ్పీటీసీ గీకురు రవీందర్



**అక్షర విజేత:చిగురుమామిడి**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల లింక్ రోడ్లన్నింటిని బిటి రోడ్లుగా మార్చేందుకు 10 కోట్ల 10 లక్షల రుపాయల నిధులను రవాణా,బీసీ సంక్షేమ శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేశారని చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు రోడ్లుకు, బ్రిడ్జీల నిర్మాణాలకు మొత్తం 60.00 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు సంతోషవ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది నెలల్లోనే హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీ గా ఉన్నప్పటికీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి వివిధ శాఖల సమీక్షలు నిర్వహిస్తూ,పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. రోడ్లు లేని గ్రామం ఉండకూడదని రాబోయే కాలములో వంద శాతం రోడ్లు పూర్తి చేస్తామని చెప్పడం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగతికి నిదర్శమన్నారు. చిగురు మామిడి మండలంలో చిగురుమామిడి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముదిమాణిక్య వయా లంబాడిపల్లి 122.00 లక్షలు,గాగిరెడ్డిపల్లి నుండి లంబాడిపల్లి వయా బరిగెలపల్లి 28.00 లక్షలు, సుందరగిరి ఎక్స్ రోడ్డు నుండి ఉల్లంపల్లి మడద వరకు 10.00 లక్షలు, సుందరగిరి నుండి చిగురు మామిడి ఎక్స్ రోడ్డు వయా బంజేరుపల్లి 222.00 లక్షలు,చిగురుమామిడి నుండి పీచుపల్లి రోడ్డు 297.00 లక్షలు,చిగురు మామిడి బై పాస్ రోడ్డు రెకొండ రోడ్డు వరకు 197.00 లక్షలు, లంబాడీ పల్లి నుండి పీచుపల్లి వయా సీతారాంపూర్ 77.00 లక్షలు, చిగురు మామిడి నుండి పీచుపల్లి 57.00 లక్షలు మంజూరయ్యాయన్నారు.నియోజకవర్గంలో మిగిలిపోయిన రోడ్లు రెండవ విడతలో మంజూరు అయ్యేలా చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారన్నారు.

# ఎస్సీ హాస్టల్ ని ఆకస్మిక తనీకి చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే







**అక్షర విజేత, నందిపేట్ :**
ప్రభుత్వ హాస్టల్ లో సామాన్యుల పిల్లలు మాత్రమే చదువుతారు కానీ వారికి కనీస సౌకర్యాలు లేవని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు ఉదయం నందిపేట్ మండలం, కుద్వన్పూర్ గ్రామంలో ఎస్సీ, బీసీ హాస్టల్స్, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల తనిఖీ చేసినరు వసతి గృహాలలో కలియ తిరుగుతూ పిల్లల సమస్యలను అడిగి తెలుసుకుని సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానని అన్నారు పిల్లలతో కలిసి అల్పాహారం చేయడం జరిగింది. నీటిని వృధా కాకుండా అరికట్టడం లేదని, పారిశుద్ధ్యం శుభ్రంగా లేదని, భవనాలు శిథిలావస్తులు ఉండడంతో విద్యార్థులు ఎమ్మెల్యేకి తెలిపారు. అలాగే ఉన్నత పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు సరైన సమయనికి రావాలని పిల్లల తల్లితండ్రులు కూడా నెలకు ఒకసారైనా పాఠశాలను సందర్శించాలని విద్యార్థులకు చదువుతోపాటు ఆటలను కూడా ఆడించాలని వ్యాయామాలు.చేయించాలి. అని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లగా చూడాలని చిన్న చిన్న పనులను కూడా ఉపాధ్యాయులు ప్రభుత్వం ద్వారా పొందాలని చూడడం సమంజసం కాదని ప్రతిదీ ప్రభుత్వం చేయాలంటే కుదరదని నీటి వృధా కాకుండా నల్లలు కూడా ప్రభుత్వం పెట్టాలి అంటే సమంజసం కాదని వంద రూపాయల కోసం ప్రభుత్వం ఇవ్వాలి అంటే ఎంతవరకు కరెక్ట్ కాదు అది పది రూపాయలు కానీ వంద రూపాయలు కానీ సొంతంగా భరించాలని మనవిచేశారు అనుకుంటే ఏదైనా చేయగలుగుతం అని ఈ ప్రపంచంలో అత్యున్నత గౌరవం అంటే ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని ఎమ్మెల్యే కొనియాడారు ప్రభుత్వంతో మాట్లాడి నూతన భవనాలు గాని హాస్టల్ కు కావాల్సిన వసతులు ఏర్పాటు అయ్యేలా చూస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### మండలంలో రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## జెడ్పీటీసీ గీకురు రవీందర్

**అక్షర విజేత:చిగురుమామిడి**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల లింక్ రోడ్లన్నింటిని బిటి రోడ్లుగా మార్చేందుకు 10 కోట్ల 10 లక్షల రుపాయల నిధులను రవాణా,బీసీ సంక్షేమ శాఖ ల మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేశారని చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు రోడ్లుకు, బ్రిడ్జీల నిర్మాణాలకు మొత్తం 60.00 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు సంతోషవ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది నెలల్లోనే హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీ గా ఉన్నప్పటికీ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి వివిధ శాఖల సమీక్షలు నిర్వహిస్తూ,పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ,నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.
రోడ్లు లేని గ్రామం ఉండకూడదని రాబోయే కాలములో వంద శాతం రోడ్లు పూర్తి చేస్తామని చెప్పడం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగతికి నిదర్శమన్నారు. చిగురు మామిడి మండలంలో చిగురుమామిడి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముదిమాణిక్య వయా లంబాడిపల్లి 122.00 లక్షలు,గాగిరెడ్డిపల్లి నుండి లంబాడిపల్లి వయా బరిగెలపల్లి 28.00 లక్షలు, సుందరగిరి ఎక్స్ రోడ్డు నుండి ఉల్లంపల్లి మడద వరకు 10.00 లక్షలు, సుందరగిరి నుండి చిగురు మామిడి ఎక్స్ రోడ్డు వయా బంజేరుపల్లి 222.00 లక్షలు,చిగురుమామిడి నుండి పీచుపల్లి రోడ్డు 297.00 లక్షలు,చిగురు మామిడి బై పాస్ రోడ్డు రెకొండ రోడ్డు వరకు 197.00 లక్షలు, లంబాడీ పల్లి నుండి పీచుపల్లి వయా సీతారాంపూర్ 77.00 లక్షలు, చిగురు మామిడి నుండి పీచుపల్లి 57.00 లక్షలు మంజూరయ్యాయన్నారు.నియోజకవర్గంలో మిగిలిపోయిన రోడ్లు రెండవ విడతలో మంజూరు అయ్యేలా చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారన్నారు.






### విద్యార్థులకు బెల్ట్స్ ,ఐడి కార్డులు అందజేసిన మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ యూత్ సభ్యులు



**అక్షర విజేత: చిగురుమామిడి :**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 107 మంది విద్యార్థులకు మిలీనియం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్స్, ఐడి కార్డులు గ్రామ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.తమ వంతుగా విద్యార్థులకు సహాయాన్ని అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ ఫ్రాన్సిస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గందే జ్యోతి చిరంజీవి, మిలీనియం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పారపు సురేష్, జనరల్ సెక్రెటరీ చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు మారుపాటి మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ అప్పల రమేష్ కోశాధికారి లంకసిరి శ్రీనివాస్ సభ్యులు కొత్తపల్లి సునీల్ బండారి రవికుమార్ గణ గంద్రతి రాజు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పసుపులో సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

**అక్షర విజేత, ఏర్గట్ల**

వర్షాలు పసుపు రైతులకు కష్టాలను తెచ్చిపెడుతున్నాయని, నీరు చేనులో ఉబికి రావడంతో పంటపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముసురు వానలతో వ్యవసాయ క్షేత్రాలు నీటితో నిండిపోవడంతో పసుపు పంట తెగుళ్ల బారిన పడే ప్రమాదం ఉందని ఉద్యాన శాఖ అధికారి రుద్ర వినాయక్ పేర్కొన్నారు. ఎర్గట్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో తెగుళ్ల బారిన పడ్డ పసుపు పంటను పసుపు పరిశోధన స్థానం కమ్మర్పల్లి శాస్త్రవేత్త డా. మహేందర్ గారితో బుధవారం ఆయన పరిశీలించి పెద్ద మొత్తంలో పంటలకు తాటాకు మచ్చ తెగులు, లద్దె పురుగు (ఆకుపచ్చ పురుగు) తెగులు, దుంపకుళ్లు, దుంప ఈగ, ఆకు మాడు తెగులు సోకాయన్నారు. దీంతో పంటల దిగుబడి గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందన్నారు. రైతులు తమ పంటను కాపాడుకోవడానికి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం సస్యరక్షణ చర్యలను వివరించారు. చేనులో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలన్నారు. ఎకరానికి 3 కిలోల వేపపిండి, 3జీ గుళికలు 5 నుంచి 6 కిలోలు, అరబస్తా యూరియా, అర బస్తా పొటాష్ చల్లాలన్నారు. మర్రాకు తెగులు నివారణ కోసం ప్రోపికోనజోల్ 2-3 మీ.లి/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. దుంప కుళ్లు లక్షణాలు



కనిపిస్తే ఎకరానికి 6 కిలోల కార్బోఫి రాన్ గుళికలు లేదా 2 గ్రా సిఓసి లేదా మెటలక్సీల్ లీటరు నీటిలో కలిపి మొక్క మొదల్లో బాగా తడపలాని చెప్పారు. మర్రాకు లక్ష ణాలు కనిపిస్తే ప్రోపికోనజోల్ పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మిర్యాల్ క్లస్టర్ ఏఈఓ సాయి సచిన్, మండల రైతులు సోమ రాజా రెడ్డి, బద్దం మోహన్, గడ్డం రవి, ఏలేటి రాజా రెడ్డి, నోముల రాజారెడ్డి, ముక్కెర దేవన్న, చిన్న సంజీవ్, గోపిడి నవీన్ పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ప్రభుత్వ మద్దతు ఉంటుంది. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

# తెలంగాణ రాష్ట్ర మత్స్య కారుల సదస్సు

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

చెరువులు, కుంటలు కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలని మత్స్య వృత్తి రక్షణ, జీవిత భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మత్స్య కారుల సదస్సు రాష్ట్రం మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు గోరింకల నరసింహ అధ్యక్షతన బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు చాపల మార్కెట్ ఏర్పాటు చేయాలని విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కోహెడ మార్కెట్లో మత్స్యకారులకు, గొర్ల కాపరులకు, కోళ్ల పెంపకం దారులకు మార్కెటింగ్ కు అనుగుణంగా అధునాతన వసతులతో పెద్ద ఎత్తున మార్కెట్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, మత్స్యకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కార దిశగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ముదిరాజ్ రాష్ట్ర సొసైటీ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్య కార్మిక శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ, జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు చనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, పూలగాజుల జంగయ్య, రవణమోని రాజు, చింతకింది జంగయ్య, చనమోని రాఘవేందర్, శర్మష, బోల్ల సీతయ్య, కాంగ్రెస్ నాయకులు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన మత్స్యకారులు, మత్స్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కి చక్రధర్ కి ఎలాంటి సంబంధం లేదు

## రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని వ్యక్తి గతంగా వాడితే ఊరుకోం

**చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి హెచ్చరిక**

**త్వరలో అఖిల పక్షం ఆధ్వర్యంలో నూతన జేఏసీ చైర్మన్ ఎన్నిక**

**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, మద్దూరు, ధుల్మిట్ట, కొమురవెల్లి మండలాల ప్రజలు ఆత్మ గౌరవ అస్తిత్వ పునాదుల మీద పుట్టిన ఉద్యమం చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమమని చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు తాడేం ప్రశాంత్, చంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇక్కడి ప్రాంత ప్రజలు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని 2018 లో యువకుల మదిలో మెదిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి అనే సంఘాన్ని స్థాపించి మొదలైన ఉద్యమమని, అలా మొదలైన ఉద్యమం ఉధృతం చేసే క్రమంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలు, విద్యార్థి, కుల సంఘాలను ఒకతాటిపైకి తెచ్చి చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీగా ఏర్పాటుచేసిన ఘనత సాధన సమితిదేనని అన్నారు. ఉద్యమ క్రమంలో జేఏసీ చైర్మన్గా చక్రధర్ ని అఖిల పక్షం ఆధ్వర్యంలో నియమించామని, అయితే అతడు జేఏసీ పేరుమీద డివిజన్ అంశానికి సంబంధంలేని కార్యకలాపాల్లో తల దూర్చుతున్నాడని అతడిని తొలగించి, నూతన జేఏసీ చైర్మన్ గా డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ని నియమించామని అప్పటినుండి గత సాధారణ ఎన్నికల వరకు పరమేశ్వర్ ఆధ్వర్యంలోనే రెవెన్యూ డివిజన్ ఉద్యమ కార్యచరణ కొనసాగిందని ప్రస్తుతం పరమేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నందున జేఏసీకి ఎలాంటి చైర్మన్ లేడని తెలిపారు. ప్రస్తుతం రెండు నెలల నుండి నూతన చైర్మన్ ఎన్నిక కోసం కసరత్తు జరుగుతుంది అని త్వరలోనే చైర్మన్ ను ఎన్నుకొని, ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని, చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని సాధన సమితి సభ్యులు బిజ్జ రాము, పోతుగంటి ప్రసాద్, రాళ్లబండి భాస్కర్ తెలియజేసారు.



# మండల విద్యాశాఖాధికారి నియామకం

**అక్షర విజేత, ఏర్గట్ల :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏర్గట్ల మండల నూతన విద్యాశాఖ అధికారిగా బి.ఆనందరావును నియమించారు. ప్రస్తుతం ఆనందరావు జడ్.పి.హెచ్.ఎస్ గుమ్మిరాల గెజిటెడ్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మండల నోడల్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్నటువంటి దాదాపు అందరూ ఎంఎన్ఓ లని ఎఫ్ఎసి ఎంఈఓ గా నియమించడం జరిగింది. దానిలో భాగంగా బుధవారం ఏర్గట్ల నూతన విద్యాశాఖ అధికారిగా ఆనందరావు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



# పశువైద్యశాలలో ఆత్మీయ ఆహ్వాన, వీడ్కోలు, సన్మాన కార్యక్రమం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం ప్రాంతీయ పశువైద్యశాలలో ఆత్మీయ ఆహ్వాన, వీడ్కోలు, సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఎలిమినేడు పశువైద్యాధికారి డా.సురేష్ బాబు, కొంగరకలాన్ పశువైద్యాధికారి డా.సురేందర్, ఈ మండలానికి కొత్తగా వచ్చినటువంటి ఎలిమినేడు పశువైద్యాధికారి డా.ఆనంద్ రెడ్డి, కొంగరకలాన్ పశువైద్యాధికారి డా.సరితలను ప్రాంతీయ పశువైద్యశాల, ఇబ్రహీంపట్నం సహాయ సంచాలకులు డా.వసంతకుమారి అద్యక్షత సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో డా.సుధ, డా.నాగమణి, డా.రేఖ, పశు వైద్య సిబ్బంది కవిత, పురుషోత్తం, ప్రసూన, చైతన్య, దేవమ్మ, సౌమ్య, సదానందం, సర్వర్, ప్రవీణ్, అరుణ, నారాయణ, గోపాల మిత్రలు జగన్, నర్సింహ్మ వెంకట్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీం జిల్లాలో ఒకరిపై పోక్సో కేసు నమోదు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

మైనర్ బాలికను వేధించిన ఓ వ్యక్తిపై మంగళవారం పోక్సో కేసు నమోదు చేసినట్లు కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజన్ వెల్లడించారు. బుధవారం చింతనమానేపల్లిలో డీఎస్పీ పత్రిక సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం. డబ్బా గ్రామానికి చెందిన వెంకటేశ్ ఓ బాలికను వెంబడిస్తూ, అసభ్యంగా ఫొటోలు తీస్తూ లైంగిక వేధింపులకు గురిచేశాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు డీఎస్పీ పేర్కొన్నారుద.



## తపాస్పల్లి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలని

## కొమురవెల్లి మండల తహసీల్దార్కి బిజేపీ కార్యకర్తల వినతి

**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపస్పల్లి గ్రామంలో రాబోయే దసరా, బతుకమ్మ పండగల విషయమై గ్రామంలో వీది దీపాలు ఏర్పాటు, మురుగు కాలువలు పరిశుభ్రత, రోడ్లకు ఇరువైపుల పిచ్చిమొక్కలు తొలగింపు, అన్ని వీదులలో దోమలమందు పిచికారి, ఐనాపూర్ నుండి గ్రామానికి వెళ్లేదారి గుంతలమయం అయినందున అట్టి గుంతలు పూడ్చి ఇరువైపుల ఉన్న ముళ్ళ చెట్లు, పిచ్చిమొక్కలు తొలగించాలని, గ్రామం నుండి బతుకమ్మలు వేసే చెరువు వద్దకు వెళ్లే దారికి పండుగల రోజున లైట్లు ఏర్పాటు చేయించాలని బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ తపాస్పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రత్యేక అధికారి ఐన మండల తహసీల్దార్ లక్ష్మినారాయణకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు గుర్రాల రాములు, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కనకయ్య, మండల ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య, కిసాన్ మోర్చ అధ్యక్షులు తడకపల్లి కనకయ్య లు పాల్గొన్నారు.



# ఎన్నికల హామీని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్షర విజేత గజ్వేల్ :**
9 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఆడపిల్లల తల్లిదండ్రులు తులం బంగారం ఊసే లేదు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులతోపాటు ఎన్నికల సమయంలో ఇస్తా నన్న తులం బంగారం ఇవ్వకుండా తెలుగింటి ఆడపడుచు కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీటి పాలు చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణకర్ నర్సింగ్ రావు ఆరోపించారు. ఎడాదికావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నట్లు పేర్కొన్నారు. గజ్వేల్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అసంపూర్తి సంక్షేమ పథకాల అమలు ప్రజలను ఆందోళన గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రధాతా మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆడపిల్ల పెండ్లి కొరకు అప్పులు చేసిన కుటుంబాలను చూసి కలత చెంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని అక్టోబర్ 2- 2014 న తన ఎన్నికల హామీలో లేకున్నా అమలు చేశారన్నారు. ఆడపిల్లకు మేనమామ వలె తెలంగాణ పెద్దన్న లాగా ఆలోచించి తీసుకున్నటువంటి నిర్ణయం రూ 51 వేలతో మొదలుపెట్టి మార్చ్ 13 -2017 న బడ్జెట్లో నిధులు కేటాయించి రూ 75,116 లకు పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగిన కొద్ది ఈ ఆదాయం పేదింటి ఆడపడుచుకు చేరాలని రూ 1, 00116 లకు పెంచిన ఘనత కేసీఆర్ దే అన్నారు. గత ప్రభుత్వ పాలనలో గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజలకు ఇబ్బంది లేకుండా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఎప్పటికప్పుడు ఏదో ఒక కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు అందే విధంగా చూసేవారన్నారు. అయ్యా.. రేవంత్ రెడ్డి మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా ఇంతవరకు కళ్యాణ లక్ష్మి



షాదీ ముబారక్ డబ్బులు, తులం బంగారం ఊసే లేదు. ఎన్నికల అప్పుడు కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని అన్నారు. తులం బంగారం ఏమో కానీ ఇంతవరకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. ఇన్ని రోజులు గడుస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. సుమారుగా 9 నెలలుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులు తీసుకున్నారు తప్ప సదరు లబ్ధిదారులకు న్యాయం చేయడం లేదన్నారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తారేమోనని ఆఫీసుల చుట్టూ ఆడపిల్లల తల్లితండ్రులు తిరుగుతున్నారన్నారు. కానీ ఫైళ్లకు పట్టిన దుమ్ము మాత్రం దులపడం లేదని లబ్ధిదారులు ఆందోళన గురవుతున్నారన్నారు. దున్నపోతు మీద వాన పడ్డట్టు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నదన్నారు. పేదింటి ఆడపడుచుల కన్నీళ్లు తుడువాలనే సోయి ఇప్పటికైనా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఇచ్చిన మాట ప్రకారం డబ్బులతో పాటు తులం బంగారం అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్కే శ్రీను, చింత శ్రీను, అజీజ్, బాకీ స్వామి, ఎండి కరీం, మామిడి రాములు, షరీఫ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ కోపరేటివ్ యూనియన్ వార్షిక సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఢిల్లీలో నేషనల్ కో-పరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దిలీప్ సంఘాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.సి.యు.ఐ వార్షిక మహాజన సభలో తెలంగాణ రాష్ట్ర కో-పరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలలో పెరిగిపోతున్న నీరాశ, నిర్లక్ష్యం, అదేవిధంగా సహకార సంఘనికి సభ్యులకు మధ్య ఉన్న భారీ అగాధాన్ని పూడ్చే విధంగా ప్రజలు రైతులు సహకార సంఘం అంటే మాది అని అనుకోవాలి అంటే మరొకసారి ప్రజలకు, రైతులకు సహకార సంఘాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత నేషనల్ కో-పరేటివ్ యూనియన్ తీసుకోవాలని అన్నారు. దానికి రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్లు సహకరించినప్పుడే గ్రామాలలో సహకార యూనియన్ యొక్క మనుగడ కొనసాగుతుందని, నేషనల్ కోపరేటివ్ యూనియన్ తీసుకునే ప్రతి నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పూర్తి మద్దతు తెలుపుతుందని అన్నారు. సహకార సంఘాల సభ్యులకు అవగాహన కల్పించి, సహకార సంఘాలకు ఎక్కువగా ప్రచారం నిర్వహించడం ద్వారా





గ్రామాలలో ఆదరణ లభించే అవకాశం ఉందని, సహకార ఉద్యమాన్ని మరొక జాతియ ఉద్యమంగా మలిచే విధంగా జాతీయ కోపరేటివ్ యూనియన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా వున్నారని ఆయన తెలిపారు.

# పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమం నిర్వహించిన పోలీస్ కమీషనర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
పోలీస్ విధి నిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణ రాష్ట్రంలో మొదటి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా బుధవారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో వివిధ రంగాలలో పోటీలు నిర్వహించినారు. ఈ సందర్బంగా సీపీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి ఎసిపి స్థాయి వరకు పని పద్దతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయని అన్నారు. పనిలో పోటీతత్వం అలవాటు పడుతుందని, సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేర స్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం "పోలీస్ క్లూస్" ఏ విధంగా సేకరించాల అనేదని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సమక్షంలో సిఐ లు, ఎస్ఐలు, సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ఫోరన్సీక్ సైన్స్, ఫింగర్ ప్రింట్, లిఫ్టింగ్, ప్యాకింగ్, ఐఓ



ఫోటో గ్రాఫి, వీడియోగ్రాఫీల కోసం ఎంపికలు నిర్వహించారు. ఎఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు వారి అబ్జర్వేషన్ పని తీరును మెరుగుపర్చడం, పరీక్షించడం, అబ్జర్వేషన్ పరీక్ష, నిందితులను గుర్తించే పరీక్ష మొదలగునవి నిర్వహించామన్నారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర రావ్, సిసిఎస్, ఎసిపి నాగవేంద్ర చారీ, సిఐ లు, ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైయినీ ఎస్ఐ లను అభినందించిన పోలీస్ కమీషనర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ఆర్.బి.వి.ఆర్.ఆర్ హైదరాబాద్ లో 1 సంవత్సరం పాటు ట్రెయినీ ఎస్ఐ ల శిక్షణ పూర్తి చేసుకొని బాసర జోన్-2 పరిధిలోని నిజామాబాద్ జిల్లాలో బుధవారం రిపోర్టు చేసిన ట్రెయినీ ఎస్ఐలను పోలీస్ కార్యాలయ%శీ%లో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్, పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు మంచి క్రమశిక్షణతో ఉండాలని, తమ పైస్థాయి అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని, ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐ లు ఎస్.శ్రీనివాస్, పి.రాజేశ్వర్, కె.కిరణ్ పాల్, కె.శైలెందర్, జడ్.సుస్మిత, ఎమ్.రమ, జె.సుహాసిని, ఎమ్.కళ్యాణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి(అడ్మిన్) కోటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**అక్షర విజేత ఎర్రుపాలెం:**
మహా పుణ్యక్షేత్రమైన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీదేవి నవరాత్రి మహెూత్సవాలు ఈ సంవత్సరం 2024 అక్టోబర్ 3 నుంచి 12 వరకు నిర్వహించ బడునని అందులో భాగంగా శ్రీదేవి నవరాత్రుల కరపత్రములు గోడపత్రికలను ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల ఉప్పల శ్రీరామచంద్రమూర్తి చేతుల మీదుగా బుధవారం ఆలయంలో ఆవిష్కరణ చేశారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు ఈవో తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, ఆలయ పర్యవేక్షకులు కే విజయ్ కుమారి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఉండి లెక్కింపు బుధవారం కార్యనిర్వహణ అధికారి కే జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.భక్తులు కానుకలు రూపంలో స్వామివారికి చెల్లించిన హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పర్యవేక్షణలో ఉండి లెక్కింపు జరిగింది .91 రోజుల భక్తుల సమర్పించిన హుండీ ఆదాయం రూ. 29,51,477 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపకులుఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకురాలు కె విజయ కుమారి,ఆలయ అర్చకులు, సిబ్బంది శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు ఏకగ్రీవం

## -జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం.

### హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు.

### జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహం.

అక్షర విజేత ఖమ్మం:-

జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపై వచ్చి ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తధనంతరం నూతన కార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు. హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచి కంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మనం వెంకటేశ్వర్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు. సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తధానంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్నా తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు లు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా హౌసింగ్ కమిటీ ఆ దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. పదవులు ముఖ్యం కాదని, ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రధమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమానంతో ఉండాలని కోరారు.

-హౌసింగ్ కమిటీ పాలకవర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం సమావేశమయ్యారు. హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్



అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. "టెన్ టీవీ "ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనకం సైదులు అధ్యక్షతన తధానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి తోపాటు నూతనంగా కమిటీ కి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు.

మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు, హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్లస్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపను న్నారు.

ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్ ,వాసు, మైస పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్ రెడ్డి, సాగర్, చక్రవర్తి, మహేందర్, శ్రీధర్, మోహినిద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు ,ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి, పురుషోత్తం, మేడి రమేష్, జానీ పాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఇ సంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను, గుండ్ల రాంబాబు, మోహన్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల..



అక్షర విజేత/ మరికల్

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 రోజున సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు సంబంధించిన కరపత్రాలను మరికల్ మండల ఎమ్మార్వో జమీల్ సార్ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ ఎమ్మార్వో గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , మరికల్ మండల కమిటీ సభ్యులు పోలమేని రామకృష్ణ , రాజు , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఆధ్వర్యంలో బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి సిద్ధాంతకర్తగా ఏకాత్మత మానవత సిద్ధాంతాన్ని రూపొందించిన గొప్ప నాయకులు అని కొనియాడారు. వీడు బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి, ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా అవతరించడానికి నాడు ఆయన రచించిన సిద్ధాంతం గొప్పతనం అని అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని బిజెపి కార్యకర్తలు నాయకులు బిజెపి పార్టీ బలోపేతం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్ల పల్లి జంగయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, విష్ణు మూర్తి పంతులు, నాయిని పాండు రెడ్డి, ప్రదీప్ చారీ, జెల్లా రామ కృష్ణ, పాండు చారీ సంతోష్ గుప్త, పల్లపు నరేష్ ఐతరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికుడు పండిత్ దీన్ దయాల్ ఉపాద్యాయ

## -సీనియర్ సివిల్ జడ్జ్ పద్మవతి

అక్షర విజేత, నిజామాబాద్ సిటి :

సమాజ హితం కోసం ఆలోచించే వ్యక్తి పండిత్ దీన్ దయ
ాల్ ఉపాద్యాయ అని సీనియర్ సివిల్ జడ్జ్ పి.పద్మవతి అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక మారుతి నగర్ లో ఉన్న స్నేహ సోసైటి ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో పండిత్ దీన్ దయాల్ జయంతి ఉత్సవాలను నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ హితం కొరకు ఆలోచించే వ్యక్తి దీన్ దయాల్ ఉపాద్యాయ అని, ప్రభుత్వం ద్వారా అమలు జరిగే కార్యక్రమలన్ని సమాజంలోని అట్టడుగు వర్గాల్లో చివరి వ్యక్తి వరకు చేరాలని ఆయన ఆకాంక్షించే వారని అన్నారు. పండిత్ దీన్ దయాల్ అంతోదయ కార్యక్రమం అని అన్నారు. దివ్యాంగులకు వృత్తి శిక్షణను ఇచ్చినట్లయితే వారి కాళ్ల మీద వారు నిలబడుగుతారని, వారికి వృత్తి శిక్షణను అందించడంలో మా సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయన్నారు. అంధ విద్యార్థులు, పాఠలు చాల చక్కగా పాడుతారని, వాద్య పరికరాలు చక్కగా వాయించగలుగుతారని, వీరందరికి సంగీతంలో డిప్లోమా సర్టిఫికేట్స్ అందించడానికి ప్రభుత్వ సంగీత కళశాలను సంప్రదించాలని స్నేహ సోసైటి కార్యదర్శికి సూచించారు. అంధ విద్యార్థులు మైక్ ముందు పాడడానికి ఇబ్బంది ఉందని, అందుకని వారికి కలర్ మైక్ ను అందించడానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా వారికి ఒక మ్యూజిక్



టిచర్ ను ఏర్పాటు చేసి వారికి సంగీతంలో శిక్షణ ఇచ్చేలా స్నేహ సోసైటి పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయ్ భాస్కర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ రాజశ్రీ, అసిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ అనుష్క, ఎండిఎస్ దంతా వైద్య నిపుణులు డాక్టర్ నికిత లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంధ విద్యార్థులు పాఠలు పాడి అహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సోసైటి కార్యదర్శి సిద్దయ్య, కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ లడ్డ, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అంధ, మానసిక వికలాంగులు పాల్గొన్నారు.

## డాక్టర్ల సమన్వయంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తాం సూపర్డెంట్ జి రాములు



అక్షర విజేత,నారాయణఖేడ్ :

నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం డాక్టర్లు నర్సులు సమన్వయంతో పనిచేసి ప్రజలు మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందని నమ్మకం కలిగించే విధంగా భరోసానిస్తామన్నారు. ప్రభుత్వ దావఖానలో జనవరి నుండి ఇప్పటివరకు డెలివరీల శాతం పెరిగింది అన్నారు. ఇంతకుముందు 500 ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వచ్చేవారని ఇప్పుడు 800 నుండి 900 మధ్య అధికంగా రోగులు వస్తున్నారన్నారు. ప్రభుత్వ దవఖానలో రోజురోజుకు మెరుగైన సేవలు అందించడానికి చేస్తున్నామన్నారు. ఈ సీజన్లో మలేరియా కేసులు తక్కువ ఉన్నాయి అన్నారు. డెంగె కేసులు కొన్ని కొన్ని వస్తున్నాయని నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సత్సంగ్ ఆశ్రమ పీఠాధిపతి ముకుంద రెడ్డి మహారాజ్ వర్ధంతి కార్యక్రమం నందు పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్

అక్షర విజేత,నారాయణఖేడ్ :

నిజాంపేట్ మండల్ బాచపల్లి గ్రామం నందు ఉన్న సత్సంగ్ ఆశ్రమ పీఠాధిపతి ముకుంద రెడ్డి మహారాజ్ వర్ధంతి కార్యక్రమం సత్సంగ్ ఆశ్రమం బాచిపల్లి నందు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ గుఱ్ఱపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బాసిత్, నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లీ మేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, నారాయణఖేడ్ మండల తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నారాయణఖేడ్ మండల బారాస పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాగలిగిద్ద మండలం మాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్, కంగ్టి మండల్ భారస అధ్యక్షులు ఎస్కి గంగారం ముదిరాజ్, ర్యాలమడుగు మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్, కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, కంగ్టి మండలం బారాస మాజీ అధ్యక్షులు విశ్వనాథ్, జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, పరశురాం రెడ్డి, పండరి ముదిరాజ్, జగతి రాజు షేల్గిరా, బాచుపల్లి తాజా మాజీ సర్పంచ్ బాప్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం మెడికల్ హబ్ లో బివికె - వి వి సి మరో ముందడుగు

# ట్రస్ట్ ల ఆధ్వర్యంలో త్వరలో ప్రజలకు మరింత చేరువగా మెడికల్ సేవలు.





**అక్షర విజేత ఖమ్మం:-**
నగరంలో సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ఎటువంటి లాభాపేక్ష లేకుండా, నాణ్యత కలిగిన జనరిక్ మెడిసిన్స్ ను పంపిణీ చేయడానికి మాత్రమే మెడికల్ షాపు ప్రారంభం చేస్తున్నట్లు వివిసి , బివికె ట్రస్ట్ ల ఛైర్మన్ లు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వి వి సి (వంకాయలపాటి వీరయ్య చౌదరి) మరియు బివికె (బోడేపూడి వెంకటేశ్వరరావు కేంద్రం) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వైరా రోడ్ డాక్టర్ సత్యనారాయణ హాస్పిటల్ కాంప్లెక్స్ లో నూతన జనరిక్ మందుల షాపు ను వంకాయలపాటి ద్రౌపది, రాజేంద్రప్రసాద్, నున్నా నాగేశ్వరరావు లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జనరిక్ మందుల షాపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షణ కోసం, శరీరంపై ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా , లాభాపేక్షణ లేకుండా తక్కువ ధరలకు, నాణ్యత కలిగిన ముందులు ప్రజలకు అందుబాటులో వుండే విధంగా జనరిక్ మందుల షాపు ప్రారంభం చేస్తున్నట్లు పేర్కొన్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఇరువురు ట్రస్ట్ ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో పలువురు చనిపోయినప్పుడు వారి కుటుంబ సభ్యులు కూడా అంత్యక్రియలకు వెనకాడితే తమ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వరద బాధితులకు సహాయం చేయడంలో, ఆపద సమయంలో ప్రజలకు నిజాయితీగా, చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు పలు నిర్వహించామని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో తాగునీరు సమస్య వచ్చినప్పుడు పెద్ద ఎత్తున వాటర్ ట్యాంక్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. పేద ప్రజలు , మిడిల్ క్లాస్ ఏరియాలో అనేక మెడికల్ క్యాంపులు పెట్టి లక్షలు విలువైన మందులు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. బివికె , వి వి సి ఆధ్వర్యంలో త్వరలో ఖమ్మం నగరంలో పేద, మధ్యతరగతి ప్రజలకు పూర్తి స్థాయిలో మరింతగా నిరంతరం వైద్య సేవలు కొనసాగించడం కోసం ఒక కార్యక్రమం తీసుకోబోతున్నట్లు తెలిపారు . రాబోయే కాలంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు వైద్యం సేవలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు .

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు , వై విక్రమ్, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, బాబ్జి, సిపిఎం పార్టీ నాయకులు నాయకులు వై శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్, ఎం సుబ్బారావు, మాదినేని రమేష్, జబ్బర్, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, శివనారాయణ, బండారు యాకయ్య, మీరా సాహిబ్, ప్రకాష్, రమేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారుచేసిన విద్యార్థులు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి - వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్





**అక్షర విజేత గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కస్తూరి బాయి గాంధీ బాలికల కళాశాలలో బుదవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అందులో భాగంగానే నేడు కస్తూరిబా పాఠశాల ఆవరణలో సీడ్ బాల్స్ తయారు విద్యార్థినులచే చేయించబడిందని వారన్నారు, అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షించవలసిన బాధ్యత మనఅందరిపై ఉందని, వాసవి క్లబ్ వారి సూచన మేరకు వివిధ రకాల చెట్ల విత్తనాలు,మట్టి బాల్స్ తయారు చేసి వాటిని చల్లడం జరిగిందని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,ఉమేష్,ప్రశాంత్, సిద్ది రామచంద్రం, చంద్ర శేఖర్,వెంకటేష్,వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి భూములను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎం ఉత్తమ్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
బుధవారం గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పరిశీలించడానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వచ్చిన మంత్రులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గట్టు ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఓసారి ఎంపీగా వరుసగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా మంత్రిగా పనిచేసి జిల్లాపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లా ఇన్చార్జిగా ఉండి అప్పుడు కూడా ఈ ప్రాజెక్టులును పర్యటించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వంలో అందరం కూడా ఉమ్మడి మహబూబ్ నాగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈరోజు కూడా ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధిపతులతో కలసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు,బీమా,కోయిల్ సాగర్ పెండింగ్ లో ఉన్న పనులను గట్టు ప్రాజెక్టు పనులన్నింటినీ తూచా తప్పకుండా ప్రభుత్వం పూర్తి చేయడానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.రేలంపాడుకి రిజర్వాయర్ కెపాసిటీ పెంచడానికి, లీకులు మరమత్తులు చేసేందుకు తప్పనిసరిగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పూర్తి చేస్తామని అన్నారు.10 టిఎంసి పైన పెంచడానికి అదనపు స్టోరేజ్ కెపాసిటీ సృష్టించడానికి ఆర్థిక వనరులను చూసుకొని డి పి ఆర్ సిద్ధం చేసి ముఖ్యమంత్రి ఆమోదంతో పనులు చేపడుతామని తెలిపారు. ఆలంపూర్ లో ఆర్డీఎస్ విషయం అదే విధంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ విషయంలో కూడా తప్పనిసరిగా చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల ప్రాజెక్టులన్ని చిత్తశుద్ధితో వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో పనులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణానది ప్రారంభం నుండి జూరాల ప్రాజెక్టు వరకు ఉమ్మడి జిల్లా జూరాలపై ఆధారపడి ఉందని అన్నారు. జూరాలపై రెండు లక్షలు నెట్టెంపాడు పై రెండు లక్షలు బీమా ప్రాజెక్టు పై రెండు లక్షలు మొత్తం ఆరు లక్షల ఎకరాలు జురాల కెపాసిటీ ఉండగా వర్షాకాలంలో రెండు నెలలలో రిజర్వాయర్ నిండని సమయంలో నీటి కరువు ఏర్పడుతుందని, అందుకొరకు గట్టు ఎత్తిపోతల లాంటి పథకాలు చేపట్టి పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. కర్ణాటక పై ఆధారపడకుండా అన్ని ప్రాజెక్టులకు నీరు ఇచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల పూర్తి కొరకు కృషి చేస్తారని తెలిపారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి మాట్లాడుతూ, గట్టు ఎత్తిపోతల పథకం పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా పూర్తి చేయించేలా కృషి చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గట్టు ఎత్తిపోతల పథకం1.36 టీ ఎం సి లతో రూపొందించబడిందని ప్రస్తుతం జూరాల పై ఆధారపడకుండా గట్టు ఎత్తిపోతల పథకాలను విస్తరించి నీటి నిల్వ చేయడం ద్వారా తెలంగాణ కర్ణాటక ప్రాంతాలకు కూడా సాగునీరు అందించే అవకాశం ఉందని అన్నారు. నూతన టెక్నాలజీతో గట్టు ఎత్తిపోతల పథకంలో 15 టిఎంసిల నుండి 25 టిఎంసిల వరకు నీటిని నిలువ చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు తగు ప్రణాళిక సిద్ధం చేస్తారని తెలిపారు. అలాగే ర్యాలంపాడు రిజర్వాయర్ రెండు టీఎంసీల నుండి నాలుగు టిఎంసిలకు పెంచేందుకు వచ్చే ఏడాది వరకు పనులు పూర్తిచేసేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెండు టీఎంసీలు నుండి నాలుగు టిఎంసిల నీటి నిలువ జరిగితే రెండవ పంటకు కూడా అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఆర్థిక శాఖ, రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణారావు, ఈ ఎన్ సి అనిల్, అదనపు కలెక్టర్లు నరసింగరావు, శ్రీనివాసరావు, ఆర్డీవో రామచందర్, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం

### పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడిలి



**అక్షర విజేత, నారాయణఖేడ్:**
కోణం విఠల్..పెద్ద శంకరంపేట్... భారతదేశానికి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తత్వవేత్త ఆర్థికవేత్త సామాజిక శాస్త్రవేత్త.. చరిత్రకారుడు పాత్రికేయుడు రాజకీయ కార్యకర్తగా ఎన్నో అంశాలలో ఆయన సేవలు అందించారని వివరించారు.. ఏకాత్మ మానవతా వాదాన్ని ప్రతిపాదించిన వ్యక్తి అని కొనియాడారు.. ఆయన పలు రచనలు కూడా చేశారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్.. టెన్కటి మాజీ సర్పంచ్ సుధాకర్ .. నాయకులు బుగుడాల కృష్ణ.. సుభాష్.. మంగలి కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు..

## ట్రాఫిక్ సిబ్బంది సమయస్ఫూర్తితో విధులు నిర్వహించడం అభినందనీయం -సీపీ కల్మేశ్వర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
ట్రాఫిక్ సిబ్బంది సమయస్ఫూర్తితో విధులు నిర్వహించడం అభినందనీయమని సీపీ కల్మేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ చౌరస్తా వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్ వద్ద డిజైర్ కారు టిజి 16 1413 గల నెంబర్ గల వాహనం రాంగ్ రూట్ లో సిగ్నల్ జంప్ చేసి వెళ్తుంటే అట్టి వాహనంను అక్కడే విదులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎం.అబ్బులు అట్టి వాహనంను ఆపడం జరిగింది. డ్రైవర్ వాహనం నుండి దిగి వాహనంలో గల ఒక వ్యక్తికి ఆరోగ్యం బాగోలేదని తెలుపగా, అట్టి వాహనంలో ఆ వ్యక్తిని చూద్దామని డోర్ ఒపెన్ చేసి చూడగా అందులో కత్తులు, తల్వార్ లు ఉండగా డ్రైవర్ పారిపోయాడు. ఆ కారులో గల ఇద్దరు అనుమానితులను, కారును నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు. బుధవారం పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఎం.అబ్బులును శాలువతో సత్కరించి రివార్డు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సిబ్బంది ఎంతో సమయస్ఫూర్తితో, చాకచక్యంగా విధులు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, మిగితా సిబ్బంది అందరూ వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డిసిపి(అడ్మిన్) కోటేశ్వర రావ్, ట్రాఫిక్ ఎసిపి నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**అక్షర విజేత: చిగురుమామిడి:**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ సిద్ధాంత కర్త పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూదేశ సేవనే జీవిత పరమావధిగా ఏకాత్మతా మానవతా వాదాన్ని ప్రతిపాదించి కార్యకర్తల మనోహృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,బూత్ అధ్యక్షులు బొమ్మగాని మధుసూదన్,మధుసూదన్ రెడ్డి,స్వామి రెడ్డి,మహేందర్ రెడ్డి,రాజశేఖర్,మధు,రంగ రెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల సుడిగుండంలో వ్యవసాయ విస్తరణ అధికారులు

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందజేత.

**అక్షర విజేత ఖమ్మం:-**
క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతవుతున్నారు అని ఏఇ వో ల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి ఏఇ వో ల సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ ఈరోజు ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఎదుర్కొంటూ ఎటువంటి సదుపాయాలు లేక తీవ్రమైన అసంతృప్తితో ఉన్నాము. గత 7 సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికినీ మాకు ఏ ఒక్క సమస్య కూడాపరిష్కరించబడలేదు.ప‌స్తుతం రాష్ట్రంలో సరాసరిగా 5 నుండి 6 రెవెన్యూ గ్రామాలకు మరియు 7000 - 8000 ఎకరాల సాగు భూమికి ఒక ఏఇ వో మాత్రమే ఉన్నారు, కొన్ని పోడు భూములు ఉన్న క్లస్టర్ లలో 10000-15000 ఎకరాల సాగు భూమికి ఒక ఏఇ వో మాత్రమే ఉన్నారు. రైతు బంధు, రైతు భీమా, పి ఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, పంట కోత ప్రయోగాలు, వంటి 49 రకాల మాయొక్క రెగ్యులర్ విధులే కాకుండా తెలంగాణ ప్రభుత్వం వివిధ ఇతర శాఖలలోచేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించడంలో సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా కూడా మాయొక్క సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మేము మోస్తున్నాము. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది ఏఇ వో లు మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు మా సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున గ్రామ వ్యవసాయ సహాయకులు ( విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ) వి ఏ ఏ లను నియమించి క్షేత్రస్థాయిలో మేము మరింత సమర్ధవంతంగా పనిచేసేవాతారణంకలిపించవలసిందిగా



కోరుతున్నాము. వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంట సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంట సర్వే చెయ్యడం ఏఇ వో లకు రిస్కుతో కూడుకుని ఉన్నది . ముఖ్యంగా మన శాఖలో మహిళా అధికారులు ఏఇ వో లుగా చక్కటి విస్తరణ సేవలను అందిస్తున్నప్పటికినీ ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సవాలుతో కూడుకున్న విషయం, కావున క్షేత్ర స్థాయిలో వి ఏ ఏ లను నియమించిన తరువాత మాత్రమే డిజిటల్ పంట సర్వే చేపట్టవలసిందిగా కోరుతున్నాము . మన పొరుగు రాష్ట్రము ఐన ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో ప్రతీ 1,000 ఎకరాలకు ఒక వి ఏ ఏ లను నియమించారు అనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాము.గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సేవకులను నియమించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఇతర సమస్యలపై ఏఇ వో సంఘాలతో చర్చలు జరిపి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా విన్నవించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫోరం సభ్యులు నాగుల్ మీరా,శ్రీకాంత్,కుమార్ రాజా,మహేష్,దివ్య,ఇందు భవాని,రాము, వెంకటేశ్వర్లు, ఆదర్శ్, రఘు, మౌనిక, ఆయేషా, ఏఈఓలు అందరూ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

# -రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం అదనపు కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించాలన్నారు. పోలీస్, ఆర్ అండ్ బి, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు తీసుకున్న ఫలితంగా గత జూన్ నెల నుండి చూస్తే కొంతవరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల



స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్ల, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని, వారికి డ్రై ప్లాట్ ఫారంలను విరివిగా మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. నగరంలో వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

# నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ.

**అక్షర విజేత ఖమ్మం:-**
నగరంలో జరిగిన సమావేశంలో మహిళలకు చట్టసభలతో పాటు అన్ని రంగాలలో 33% రిజర్వేషన్లు కల్పించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు . మహిళలను క్రీడారంగము తో పాటు , రాజకీయరంగముతో పాటు , విద్యారంగము తో పాటు , సాంస్కృతిక రంగాలలో, ఉద్యోగ రంగాలలో అణిచివేత ధోరణి ఎక్కువగా కనిపిస్తుందని నరాల సత్యనారాయణ ఆవేదన చెందారు . మహిళలకు పార్లమెంట్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పినప్పటికీ అది పేపర్లకే పరిమితం అవుతుంది తప్ప అమలు కావడం లేదు అని అన్నారు . మహిళలను బానిసలుగా చూస్తున్న ఈ సమాజానికి బుద్ధి చెప్పాలంటే అన్ని రంగాలలో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా పార్లమెంటులో చట్టాలు తేవాలని సూచించారు . విద్యాలయాలలో, క్రీడా రంగంలో, రాజకీయ రంగంలో, సాంస్కృతిక రంగంలో, ఉద్యోగ ఉపాధి రంగంలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు పోతుంది . ఒక స్త్రీ చదువుకున్నట్లయితే ఆ కుటుంబమంతా చదువుకున్నట్లే . స్త్రీ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబంలో ఉన్న వారందరినీ కూడా విద్యావంతులుగా తయారు చేసే బాధ్యతను తీసుకుంటుంది . అందుకే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సోమా కిరణ్ మై , సిహెచ్ నాగమణి , ఉమా , విజయలక్ష్మి , నాగమణి , సరోజ , దిరిశాల ఉమా , సౌజన్య , రాయల సంధ్య , అనిగా గౌరీ , మహేశ్వర పుమాధవి , గంగుల శ్రీదేవి , అనసూర్య , రాజ్యలక్ష్మి , సింధు , కమల , చింతల సుజాత , రమాదేవి , దుగ్గిరాల కోటేశ్వరి , కనకమండి విజయలక్ష్మి , ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు .




## గ్రామ మంచి నీటి సహాయకులకు శిక్షణా తరగతులు








**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు సంబందించిన నాలుగు అంశాలపై గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయని ఆ శాఖ ఈఈ కె.రాకేష్ తెలిపారు. కోటగిరి, సిరికొండ, నందిపేట, భీంగల్ మండలాల్లో ఇప్పటికే శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అక్టోబర్ 23వ తేదీ వరకు శిక్షణ తరగతులు కొనసాగేలా ప్రణాళిక రూపొందించామని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ నుండి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపుసెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పిచడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యాప్తంగా మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తూ, ఎక్కడ కూడా నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.

## బిజెపి మెగా మెంబర్ షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న అందెల శ్రీరాములు శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం అందెల

**అక్షర విజేత మహేశ్వరం**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాగన్నగూడ గ్రామంలోని బూత్ నంబర్ 273 లో శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి మెగా మెంబర్ షిప్ డ్రైవ్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం అందెల శ్రీరాములు యాదవ్, పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వం నమోదును చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు,మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకితభావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా బిజెపి మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ద్వారా ప్రతి బూత్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారని దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అనంతరం శ్రీరాములు, దీన్ దయాల్ ఉపాధ్యాయ, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి , కార్పొరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి , స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఏనుగు రామ్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ నిమ్మల రవికాంత్ గౌడ్, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, అంజిరెడ్డి, సహకార బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాపరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, తిరుపతి సంతోష్, తిరుపతి మహేందర్, బి భాస్కర్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.





# గతంలో పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు నీటి కేటాయింపు చేయలేదు.- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## గత పాలకుల నిర్లక్ష్యం తోనే రిజర్వాయర్లు అసంపూర్తి...

## - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:**
గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి పాలమూరు జిల్లా నష్టపోయిందని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్ట్ లను సందర్శించి అవగాహనతో పనులను వేగవంతం చేయడానికి ప్రాజెక్ట్ లను సందర్శించనున్నట్టు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మరియు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టు లిఫ్ట్ ప్రాజెక్ట్ ల పనులను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం వైస్ ప్రెసిడెంట్ చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులకు, ఎంపీకి గట్టు లిఫ్ట్ పనులను ఇరిగేషన్ అధికారులు వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ వెనుకబడిన గట్టు ప్రాంతానికి గట్టు లిఫ్ట్ ప్రాజెక్ట్ వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని, నియోజకవర్గంలోని రిజర్వాయర్ల కెపాసిటీ పెంచి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.పర్యాటక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో 18 టీఎంసీల నీటి కేటాయింపులున్నా కనీసం ఆరు టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితి అని, నియోజకవర్గంలో 15 - 20 టీఎంసీల కెపాసిటీ గల రిజర్వాయర్ ను నిర్మిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి జూపల్లి సూచించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్ట్ లను త్వరగా పూర్తి చేస్తామన్నారు. గతంలో పాలమూరు జిల్లాలో బతకడానికి బయటకు వలసలు పోయేవారని, భవిష్యత్తులో పాలమూరుకు వలసలు వచ్చే విధంగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ లను పూర్తి చేసి అభివృద్ధి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు రూ. 27,500 కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ఎకరాకు కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదని విమర్శించారు.ర్యాలంపాడు రిజర్వాయర్ కెపాసిటీ పెంచి ఆనకట్ట లీక్ లకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో నీటి నిలువ చేస్తామని





తెలిపారు. ఆర్డీఎస్ సమస్య, మల్లమ్మ కుంట రిజర్వాయర్ ను చేపట్టి అలంపూర్ నియోజకవర్గంలో కూడా పూర్తిస్థాయి ఆయకట్టు వరకు సాగు నీరందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ లు బండారి భాస్కర్, గట్టు తిమ్మప్ప, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావు, ఇరిగేషన్ సెక్రటరీ ప్రశాంత్, ఈఎన్సీ అధికారి అనిల్ ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు ఉన్నారు.

# గ్రామాలలో నిషేధిత మత్తు పదార్థాలు రాకుండగా జాగ్రత్త వహించాలి

## డ్రగ్స్,గంజాయి లాంటి మత్తు పదార్థాలు కుటుంబంతో పాటు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తాయి

## కల్లు లో కూడా నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతున్న నేపథ్యంలో దీనిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి

## గొంగళ్ళ రంజిత్ కుమార్దనడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్

**అక్షర విజేత గద్వాల**
గద్వాల్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో డ్రగ్స్ మరియు గంజాయి లాంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు వార్తలొస్తున్నటువంటి నేపథ్యంలో దానివల్ల కలిగే నష్టాలను,ఇబ్బందులను మరియు సమాజానికి కలిగే చేటును తదితర అంశాల గురించి గొంగళ్ళ రంజిత్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...గ్రామాలలో ముఖ్యంగా యువత డ్రగ్స్ మరియు గంజాయి లాంటి నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలై విచక్షణ కోల్పోయి ఉన్మాదులుగా మారి అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడం వల్ల,కుటుంబాలే కాకుండా సమాజం కూడా విచ్ఛిన్నమవుతుందని కాబట్టి గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యకర్తలు, నాయకులు ఇలాంటి విషయాలపై సమాచారం వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే గాక వాటి వల్ల కలిగే నష్టాన్ని కూడా వివరించాల్సినటువంటి బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు.ఇప్పటికే జిల్లాల్లో మహిళల పట్ల అనేక లైంగికమైనటువంటి కేసులు నమోదవుతున్నాయని పాఠశాల లకు,కాలేజీల కి వెళ్లే పిల్లలపైన మరియు ఇంట్లో ఉన్నటువంటి యువత పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.సంబంధిత అధికారులు కూడా నిషేధిత మత్తు పదార్థాల సరఫరా పై మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని,కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వీరిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కల్లు లో కూడా ఇలాంటి నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతున్నట్లు వస్తున్నటువంటి వార్తల నేపథ్యంలో అదికారులు కూడా దృష్టి సారించాలని అన్నారు.ఇప్పటికే న్యూడ్ కాల్స్ వ్యవహారంతో ప్రజలు అభద్రతకు లోనవుతున్నారని అన్నారు.త్వరలో దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల్లో కూడా అవగాహన కల్పించే దిశ గా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు ప్రేమ్ రాజ్,బలరాం నాయుడు,రంగ స్వామి,వెంకట్రాములు గోవిందు,అడవి ఆంజనేయులు,మల్దకల్, వెంకటేష్,నజుముల్లా, కృష్ణ,మౌలా,అమోష్, లక్ష్మన్న,భూపతి,నేతన్న రాముడు,సర్వేష్,గోపాలు, రేనప్ప,వన్నప్ప,భీమన్ గౌడ్,అంజి,సామేలు తదితర నాయకులతోపాటు గ్రామ కమిటీ మరియు మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు.





## వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ వారోత్సవాలు ప్రారంభం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :**
అంతర్జతీయ వయో వృద్ధుల దినోత్సవమును పురస్కరించుకుని డైరెక్టర్, వికలాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల సాదికారత శాఖ, హైదరాబాద్ సూచనల మేరకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ, నిజామాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలను జరుపుటకు నిర్ణయించడమైంది. ఇట్టి వారోత్సవాలలో భాగముగా బుధవారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, నిజామాబాద్ నందు ప్రారంభోత్సవ వేడుక కార్యక్రమమును ఏర్పాటు చేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా స్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, జిల్లాలో గల సీనియర్ సిటిజన్ ఫోరమ్స్, అసోసియేషన్స్, ట్రస్టులు, ఫౌండేషన్స్, వృద్ధాశ్రమాల నిర్వాహకులు, అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు, వయోవృద్ధులు పాల్గొనడమైనది. వారోత్సవాలలో భాగంగా, వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, వాకతాన్ ర్యాలీ, తల్లి దండ్రుల పోషణ, సంక్షేమ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామ స్థాయిలలో తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ చట్టం 2007 పై అవగాహన, ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు, అంగన్ వాడి కేంద్రాలలో, పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణతో పాటు అక్టోబర్ 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

## దంసలాపురం వరద బాధితులకు లయన్స్ చేయూతు

## -నిత్యావసరాల వస్తువుల కిట్లు పంపిణీ.



**అక్షర విజేత ఖమ్మం:-**
మున్నేరు వరద ముంపు బాధితులను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఎంతో కృషి చేస్తుంది. సంస్థ ద్వారా నిత్యావసర వస్తువులను సమకూర్చుకొని బాధితులకు పంపిణీ చేయడంలో నిత్యం ఒక అడుగు ముందుకు వేస్తుంది. సెప్టెంబర్ ఒకటవ తేదీన ఖమ్మం పట్టణంలో సంభవించిన మున్నేరు వరద ముంపు నాటి నుండి నేటి వరకు బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అండగా నిలిచింది. క్లబ్బు 320 ఈ ద్వారా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ నుండి వచ్చిన 125 బియ్యం బస్తాలతో పాటు నిత్యావసర సరుకులు కిట్లను బుధవారం 16వ డివిజన్ ధంసలాపురం ప్రాంతంలోని మున్నేరు వరదముంపు బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, కోశాధికారి ఆర్తి గోవిందరావు, రీజినల్ చైర్మన్ డిపిసి రావు, కొంకిమల్ల విశ్వేశ్వరరావు, మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనార్దన్ రావు, కురివెళ్ల లక్ష్మీనారాయణ, పసుమర్తి సాంబశివరావు, దుర్గా నాగేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపువెంకటేశ్వర్లు, అంజిరెడ్డి, మందడపు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు వరద బాధితులకు సిరి సీడ్స్ ఆర్థిక సహాయం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కి 5 లక్షలచెక్కుఅందజేత.

**అక్షర విజేత ఖమ్మం:-**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి సిరి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిన మురళీకృష్ణ, వివేకానంద్ అరిమిల్లి, రాకేష్ రెడ్డి లు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు.



హైదరాబాదులోని సచివాలయంలో బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి చెక్కును అందించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ వరద ముంపు బాధ్యత ప్రాంతాల వారికి సిరి సీడ్స్ తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు.